
# 3. తీర్పు

**కింది బొమ్మను చూడండి, మాట్లాడండి.**



### ప్రశ్నలకు జవాబులు చెప్పండి

- పై బొమ్మను చూడండి. ఏమి కనిపిస్తున్నది?
- పై బొమ్మలో పెద్ద గీత ఉంది కదా! దానిని తుడుపకుండా చిన్న గీతగా ఎలా మారుస్తారో ఊహించి చెప్పండి.
- బొమ్మలో కనిపిస్తున్న చాపను తొక్కకుండా పిల్లవాడు అవతలివైపు ఉన్న బొమ్మను ఎలా అందుకుంటాడో ఊహించి చెప్పండి.



### విద్యార్థులకు సూచనలు

- పాఠంలోని బొమ్మలు చూడండి.
- పాఠం చదువండి. అర్థంకాని పదాల కింద గీత గీయండి.
- గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులనుగాని, ఉపాధ్యాయులనుగాని అడగండి. లేదా **'పదాలు-అర్థాలు'** అనే పట్టికలో చూసి తెలుసుకోండి.

SCERT TELANGANA

శ్రీకృష్ణదేవరాయల వారి తోటలో బూడిద గుమ్మడికాయలు కాశాయి. కాసిన కాయలన్నిటినీ ఎవరో దొంగిలిస్తున్నారు. ఈ దొంగతనం సంగతి రాయలవారి దాకా వెళ్ళింది.

భటులు గుమ్మడికాయల దొంగ ఎవరో తెలుసుకోలేకపోయారు. తోటలో కాపలాకాస్తున్న వీరయ్య, మల్లయ్య, లింగయ్యల మీద అనుమానం వచ్చింది. వారిని నేరుగా రాయలవారి ఆస్థానానికి తీసుకొని వెళ్ళారు. ఆ కొలువులో 'వికటకవి' తెనాలి రామకృష్ణుడు కూడా ఉన్నాడు. రాయలవారు ఈ సమస్యను వికటకవికి అప్పచెప్పాడు.




SCERT TELANGANA

రామకృష్ణుడు ఆ ముగ్గురిని పిలిచాడు. మంత్రించి ఇచ్చానని చెప్పి ఒక్కొక్కరికి ఒక్కొక్క పుల్ల ఇచ్చాడు.

ఎవరు దొంగతనం చేస్తే వారికిచ్చిన పుల్ల మరుసటి రోజుకు ఒక అంగుళం పెరుగుతుందని చెప్పాడు. జాగ్రత్తగా మరునాడు ఆ పుల్లలను తీసుకొని రమ్మని చెప్పాడు.

ముగ్గురు ఇళ్ళకు వెళ్ళారు. మల్లయ్య తనకిచ్చిన పుల్ల ఎక్కడ పెరుగుతుందో అని భయపడి ఒక అంగుళం తుంచాడు.

ముగ్గురూ తమకిచ్చిన పుల్లలు తీసుకొని ఆస్థానానికి వచ్చారు. ఇద్దరి పుల్లలు అలాగే ఉన్నాయి. ఒకరి పుల్ల విరిచి ఉండడం రామకృష్ణుడు గమనించాడు. దొంగ దొరికిపోయాడు. అతడు తాను ఎలా దొరికిపోయిందీ తెలుసుకున్నాడు. సిగ్గుపడ్డాడు. క్షమాపణ వేడుకున్నాడు. రాయలవారు అతనిని మందలించి వదలివేశాడు.



SCERT TELANGANA

# భాషాసామర్థ్యాల సాధన

## I వినడం-ఆలోచించి మాట్లాడడం

అ) "తీర్పు" కథను సొంతమాటల్లో చెప్పండి.

ఆ) తెనాలి రామకృష్ణుడు పుల్ల ఇచ్చి దొంగను కనిపెట్టాడు కదా! మీరైతే ఎలా కనిపెడతారో చెప్పండి.

## II ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం


అ) కింది బొమ్మలను చూడండి. వాటి పేర్లు చదువండి. ఒత్తు అక్షరాన్ని గుర్తించి 'గుర్తు'ను ☐ లో రాయండి.


- కుక్క - క్క - ' క ' ఒత్తు ☐



- మగ్గం - గ్గ - ' గ ' ఒత్తు ☐


- పుచ్చకాయ - చ్చ - ' చ ' ఒత్తు ☐




- సజ్జ - జ్జ - ' జ ' ఒత్తు ☐


- గుట్ట - ట్ట - ' ట ' ఒత్తు ☐


- ఆలుగడ్డ - డ్డ - ' డ ' ఒత్తు ☐


- మెత్త - త్త - ' త ' ఒత్తు ☐

SCERT TELANGANA

| | | | | |
|---|---|---|---|---|
|  | – అద్దం | – ద్ద | – ‘ ద ’ ఒత్తు | |
|  | – సున్న | – న్న | – ‘ న ’ ఒత్తు | |
|  | – కప్ప | – ప్ప | – ‘ ప ’ ఒత్తు | |
|  | – డబ్బా | – బ్బా | – ‘ బ ’ ఒత్తు | |
|  | – అమ్మ | – మ్మ | – ‘ మ ’ ఒత్తు | |
|  | – నుయ్యి | – య్యి | – ‘ య ’ ఒత్తు | |
|  | – తొర్ర | – ర్ర | – ‘ ర ’ ఒత్తు | |
|  | – పిల్లి | – ల్లి | – ‘ ల ’ ఒత్తు | |
|  | – కవ్వం | – వ్వ | – ‘ వ ’ ఒత్తు | |
|  | – బస్సు | – స్సు | – ‘ స ’ ఒత్తు | |
|  | – పెళ్ళి | – ళ్ళి | – ‘ ళ ’ ఒత్తు | |

SCERT TELANGANA

ఆ) కింది పదాలను చదువండి. గులాబి రంగులోని అక్షరాన్ని స్పష్టంగా పలుకండి.

| | | |
|---|---|---|
| అక్క | అత్త | అయ్య |
| మొగ్గ | గద్ద | అర్ర |
| మచ్చ | అన్న | పిల్ల |
| ఒజ్జ | దొప్ప | అవ్వ |
| అట్ట | దెబ్బ | లెస్స |
| బిడ్డ | బొమ్మ | కళ్ళు |

పై పదాలలోని గులాబిరంగు అక్షరాలు చూడండి. ఒక హల్లుకు అదే హల్లు ఒత్తుగా వచ్చింది కదా! ఇలాంటి అక్షరాలను 'ద్విత్వాక్షరాలు' అంటారు.

ఇ) కింది వాక్యాలను చదువండి. ఒత్తు పదాల కింద గీత గీయండి.

1) పెద్దల మాట చద్ది మూట.

2) పొద్దున్నే నిద్దుర లేవాలి.

3) అమ్మానాన్నలు దేవుళ్ళతో సమానం.

4) తడి, పొడి చెత్తను వేరు వేరు బుట్టలలో వెయ్యాలి.

5) ఇతరులతో గిల్లికజ్జాలు పెట్టుకోవద్దు.

6) నేటి చిట్టి మొక్క – రేపటి పెద్ద చెట్టు.

7) అందరు మెచ్చే పనులు చెయ్యాలి.

8) వట్టి గొప్పలు చెప్పకూడదు.


SCERT TELANGANA


ఈ) కింది బొమ్మలను చూడండి. పేర్లు చదువండి. గులాబి రంగు అక్షరాన్ని విడిగా పలుకండి. కింది పదాలలో ఒక హల్లుకు వేరే హల్లు ఒత్తుగా వచ్చింది. వీటిని 'సంయుక్తాక్షరాలు' అంటారు.

 జట్క - ట్క

 దుర్గ - ర్గ

 కుర్చీ - ర్చీ

 దర్జీ - ర్జీ

 డాక్టరు - క్ట

 కార్డు - ర్డు

 బస్తా - స్తా

 గార్దభం - ర్ద

 రాట్నం - ట్న

 దర్పణం - ర్ప

 బల్బు - ల్బు

 చార్మినారు - ర్మి

 ముత్యం - త్య

 చక్రం - క్ర

 ఇడ్లీలు - డ్లీ

 స్వాగతం - స్వా

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

ఉ) కింది పదాలను స్పష్టంగా చదువండి. సంయుక్తాక్షరాలను గుర్తించండి.

| | | | |
|---|---|---|---|
| అర్క | రక్తం | నిర్మల | అర్హత |
| గూర్ఖా | పార్థుడు | కార్యం | ప్రయత్నం |
| మార్గం | మర్దనం | క్రమం | అభ్యర్థన |
| దుర్ఘటన | కట్నం | పొట్లం | ప్రభుత్వం |
| అర్చన | సర్పం | పర్వం | వాత్సల్యం |
| గర్జన | సత్ఫలం | స్పర్శ | ప్రోత్సాహం |
| తీర్పు | అక్బరు | వర్షం | చక్రం |
| కోర్టు | సందర్భం | సంవత్సరం | విశ్వం |

ఊ) కింది జిల్లాల పేర్లు చదువండి. ద్విత్వ, సంయుక్తాక్షరాలను గుర్తించండి. వాటిని కింది పట్టికలో రాయండి.

నాగర్‌కర్నూల్ పెద్దపల్లి జగిత్యాల సిద్ధిపేట సంగారెడ్డి

వనపర్తి నల్లగొండ నిర్మల్ ఖమ్మం హైద్రాబాద్

మేడ్చల్ మంచిర్యాల సూర్యాపేట భద్రాద్రి కొత్తగూడెం

జయశంకర్ భూపాలపల్లి రాజన్నసిరిసిల్ల వనపర్తి కుమరంభీంఆసిఫాబాద్

| ద్విత్వాక్షర పదాలు | సంయుక్తాక్షర పదాలు |
|---|---|
| | |

SCERT TELANGANA

## III సొంతంగా రాయడం

అ) కింది బొమ్మలను చూడండి. వాటి పేర్లు రాయండి.

 ____________



____________

 ____________


 ____________

 ____________

 ____________

 ____________

 ____________


 ____________

 ____________

 ____________

 ____________

 ____________

 ____________

 ____________

 ____________

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

**ఆ) మీ అమ్మ, నాన్న, బంధువుల పేర్లు రాయండి.**

అమ్మ పేరు ______________ , నాన్న పేరు ______________

అమ్మమ్మ పేరు ______________ , తాతయ్య పేరు ______________

నాయనమ్మ పేరు ______________ , తాతయ్య పేరు ______________

చిన్నమ్మ పేరు ______________ , పెద్దమ్మ పేరు ______________

మేనత్త పేరు ______________ , అన్నయ్య పేరు ______________

**ఇ) మీ ఇంటిలోని వస్తువుల పేర్లు రాయండి.**

__________ __________ __________ __________ __________

__________ __________ __________ __________ __________

__________ __________ __________ __________ __________

__________ __________ __________ __________ __________

__________ __________ __________ __________ __________

**ఈ) మీ తరగతిలోని వారి పేర్లు రాయండి.**

__________ __________ __________ __________

__________ __________ __________ __________


SCERT TELANGANA

ఉ) కింది బొమ్మను చూడండి. దీని ఆధారంగా పదాలను రాయండి.



SCERT TELANGANA

ఊ) కింది బొమ్మను చూడండి. దీని ఆధారంగా వాక్యాలను రాయండి.



SCERT TELANGANA

**ఋ) కింది ప్రశ్నలకు జవాబులను రాయండి.**

1) భటులకు అనుమానం ఎవరిపై వచ్చింది? ఎందుకు వచ్చింది?

2) తెనాలి రామకృష్ణుడు సమస్యను విని ఏం చేశాడు?


3) దొంగ ఎలా దొరికిపోయాడు? రాయలు ఏం చేశాడు?

## IV సృజనాత్మకత

**అ) తీర్పు పాఠాన్ని నాటకీకరణ చేయండి.**

## V పదజాలం

**అ) ఆలుగడ్డలతో చేసే వంటల పేర్లు ‘ ’ లో రాయండి.**




**ఆ) కింది వాక్యాలలో గీత గీసిన పదానికి సరైన అర్థాన్ని రాయండి.**

1) దొండకాయలు <u>అంగుళమంత</u> ఉంటాయి. ______________

2) రాజు <u>ఆస్థానం</u>లో మంత్రులు ఉంటారు. ______________

3) ఇతరుల మీద చాడీలు చెప్పినందుకు మా పెద్దలు <u>మందలించారు</u>.

______________

4) ఆ దారి వెంట <u>నేరుగా</u> వెళితే గుడి వస్తుంది. ______________

SCERT TELANGANA

ఇ) కింది పదాల వరుసలో ఒక పదం వేరుగా ఉన్నది దానిని గుర్తించండి.

1) హైదరాబాద్, ఢిల్లీ, న్యూయార్క్, చెన్నై
2) నల్లగ, పచ్చగ, ఎర్రగ, తియ్యగ
3) హల్వ, లడ్డు, సమోస, రసగుల్ల
4) టమాట, బత్తాయి, బొప్పాయి, దానిమ్మ
5) గజ్జెలు, పాపిటబిళ్ళ, ఒడ్డాణం, గౌను

ఈ) కింద ఇచ్చిన పదాల వరుసలో తరువాత వచ్చే పదాన్ని ఊహించి రాయండి.

1) విత్తనం, మొక్క, మొగ్గ, ______________
2) బస్టాండు, బస్సు, టిక్కెట్టు, ______________
3) పాలు, పెరుగు, వెన్న, ______________
4) మార్కెట్, కూరగాయలు, వంట, ______________

## VI భాషను గురించి తెలుసుకుందాం

అ) కింది పదాలు చదువండి. ద్విత్వాక్షరానికి '◯' చుట్టండి సంయుక్తాక్షరానికి కింద గీత గీయండి.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1) | పిట్ట | 2) | ఉర్దూ | 3) | పండ్లు | 4) | నాన్న |
| 5) | మిత్రుడు | 6) | సిగ్గు | 7) | బొమ్మ | 8) | తల్లి |
| 9) | మక్కలు | 10) | ఇష్టం | 11) | మామయ్య | 12) | పచ్చడి |

ఆ) కింది పేరాను చదివి, పట్టిక పూరించండి.

పైడిమర్రి వేంకట సుబ్బారావు ప్రతిజ్ఞరాశాడు. 1963లో ఆనాటి ప్రభుత్వం ప్రతిజ్ఞను అధికారికంగా పాఠ్యపుస్తకాలలో చేర్చింది. ప్రతిరోజు ప్రార్థనలో విద్యార్థులు చదివేలా ఉత్తర్వులు ఇచ్చింది. కొన్ని రోజుల తర్వాత కేంద్రప్రభుత్వం ప్రతిజ్ఞను భారతీయ భాషలలోకి అనువాదం చేయించింది. జనగణమన, వందేమాతరంలాగ ప్రతిజ్ఞకు కూడా అంత గుర్తింపు వచ్చింది.

| ద్విత్వాక్షర పదాలు | సంయుక్తాక్షర పదాలు |
|---|---|
| | |

SCERT TELANGANA

## VII ప్రాజెక్టుపని

ఏదైనా ఒక తెలుగు వార్తా పత్రికను తీసుకోండి. మొదటి పేజీలోని శీర్షికలను ఒక పేజీలో రాసి, దానిలోని ద్విత్వ, సంయుక్త పదాలను పట్టికలో రాయండి. ప్రదర్శించండి.

### నేనివి చేయగలనా?

| | | |
|---|---|---|
| 1) | తీర్పు కథను సొంతమాటల్లో చెప్పగలను. | ఔను / కాదు |
| 2) | పాఠం చదివి ఇచ్చిన పదాలను ఖాళీలలో పూరించగలను. | ఔను / కాదు |
| 3) | ప్రశ్నలకు జవాబులు రాయగలను. | ఔను / కాదు |
| 4) | పాఠాన్ని నాటకీకరణ చేయగలను. | ఔను / కాదు |
| 5) | బొమ్మలు చూసి పదాలు, వాక్యాలు రాయగలను. | ఔను / కాదు |
| 6) | ద్విత్వ, సంయుక్తాక్షర పదాలు గుర్తించి రాయగలను. | ఔను / కాదు |

SCERT TELANGANA

### మంచి మాట

మనలోని శక్తియుక్తుల్ని మనం సమర్థంగా వెలికి తీయగలిగితే ఎంతటి పెద్ద అవరోధమైనా మన అభివృద్ధిని ఆపలేదు.